కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

ఆదిత్య స్తవము - భావార్థముతో.

శ్రీరస్తు

https://kirontypeinstitute985233150.wordpress.com/

శుభమస్తు



అవిఘ్నమస్తు

సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్,3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/

Kiron Type Institute

శ్రీ మార్కండేయ పురాణాంతర్గత

ఆదిత్య స్తవము - భావార్థముతో.

బ్రహ్మోవాచాః -

బ్రహ్మ సూర్యుని ఇలా స్తుతిస్తున్నాడు.

01. నమస్యే యన్మయం సర్వ మేత త్సర్వ మయశ్చ యః।
విశ్వమూర్తిః పరంజ్యోతిః యత్తద్ధ్యాయంతి యోగినః॥

సకల లోకాలకు ఆత్మ అయిన వానికి, లోకాల రూపంలో కనబడుతూ తిరుగుతూ ఉన్న వానికి, విశ్వం అంతా తన రూపం అయిన వానికి నేను నమస్కరిస్తున్నాను. యోగుల చేత ధ్యానింపబడే వానికి నమస్కరిస్తున్నాను.

02. య ఋఙ్మయో యో యజుషాం నిధానం
సామ్నాం చ యో యోని రచింత్యశక్తిః।
త్రయీమయః స్థూలతయార్థమాత్రా
పరస్వరూపో గుణపారయోగ్యః॥

సూర్యుడు ఋగ్వేదస్వరూపుడు, యజుర్వేదమునకు నిలయము, సామవేదము యొక్క పుట్టుకకు మూలకారకుడు, ఊహించడానికి వీలుకానంత శక్తి గలవాడు, వేద స్వరూపుడు, అర్థమాత్ర స్వరూపుడు, పరబ్రహ్మ, గుణాలకు అతీతుడు -

03. త్వాం సర్వహేతుం పరమం చ వేద్య
మాద్యం పరంజ్యోతి రవేద్యరూపమ్।

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

స్థూలం చ దేవాత్మతయా నమస్తే
భాస్వంత మాద్యం పరమం పరేభ్యః॥

– అన్నింటికి మూలకారకుడు, పరమవేద్యుడు, అందరికంటె మొట్టమొదటివాడు, ఎంత ప్రయత్నించినా ఎవరికీ అర్థంకాని మహాశక్తి గలవాడు, స్థూలుడు, దేవతా స్వరూపుడు, కాంతి స్వరూపుడు అయిన సూర్యునకు నేను నమస్కరిస్తున్నాను.

04. సృష్టిం కరోమి యదహం తవశక్తిరాద్యా
తత్ ప్రేరితో జల మహీ ధవళాగ్ని రూపామ్।
తద్దేవతాదివిషయాం ప్రణవాద్య శేషాం
నాత్మేచ్ఛయా స్థితిలయావపి తద్వదేవ॥

ప్రభూ! నీ ఆదిశక్తి వలన నేను, జలం, భూమి, వాయువు, అగ్ని రూపములయిన దేవతలు మున్నగువారిని, ప్రణవాది మంత్రాలను సృష్టించ గలుగుతున్నాను. పోషించగలుగుతున్నాను. లయం చేయగలుగుతున్నాను.

05. వహ్నిస్త్వమేవ జలశోషణతః పృథివ్యాః
సృష్టిం కరోషి జగతాం చ తథాద్య పాకమ్।
వ్యాపీ త్వ మేవ భగవన్! గగన స్వరూపం
త్వం పంచధా జగదిదం పరిపాసి విశ్వమ్॥

నీవే అగ్నివి, నీ వేడిలో నీటిని ఆవిరిచేసి వర్షాదుల ద్వారా జగత్తులకు సకల పదార్థాలూ (నీరు పంట మొదలైనవి) ఇస్తున్నావు. అంతటా

Kiron Type Institute

వ్యాపించినవాడివి, ఆకాశస్వరూపుడవు నీవే. పంచభూతాలూ నీవే అయి లోకాలను రక్షిస్తున్నావు.

06. యజ్ఞై ర్యజంతి పరమాత్మ విదో భవంతం
విష్ణు స్వరూప మఖిలేష్టిమయా వివస్వన్।
ధ్యాయంతి చాపి యతయో నియతాత్మచిత్తాః
సర్వేశ్వరం పరమ మాత్మ విముక్తికామాః॥

నీవు విష్ణు స్వరూపుడవు, సకల యజ్ఞ స్వరూపుడవైన, పరమాత్మ జ్ఞానం కలిగిన పండితులు, నిన్ను యజ్ఞాలు చేసి పూజిస్తుంటారు. మోక్షం కోసం నియతాత్మ చిత్తులై (ఇంద్రియ నిగ్రహం కలవారై) నిన్ను ధ్యానిస్తుంటారు.

07. నమస్తే దేవ రూపాయ యజ్ఞ రూపాయ తే నమః।
పరబ్రహ్మ స్వరూపాయ చింత్యమానాయ యోగిభిః॥

దేవతా స్వరూపుడవు, యజ్ఞ రూపుడవు, పరబ్రహ్మ స్వరూపుడవు. యోగుల చేత ధ్యానింపబడేవాడివి అయిన నీకు నమస్కారం.

08. ఉపసంహార తేజో యత్ తేజసః సంహతి స్తవ।
సృష్టే ర్విఘాతాయ విభో సృష్టౌ చాహం సముద్యతః॥

నీ మహాకాంతి నా సృష్టికి ప్రమాదకరంగా ఉంది. నేను సృష్టి చేయడానికి సిద్ధంగా ఉన్నాను. కనుక నీ తేజస్సును తగ్గించుకో. (సూర్యుని సంపూర్ణ తేజస్సును జీవులు తట్టుకోలేరు)

మార్కండేయ ఉవాచః-

మార్కండేయుడు ఇలా అన్నాడు.

09. ఇత్యేవం సంస్తుతో భాస్వాన్ బ్రహ్మణా సర్గ కర్తృణా।
ఉపసంహృతవాన్ తేజః పరం స్వల్ప మథాయరయత్॥

బ్రహ్మచేత ప్రార్థింపబడిన సూర్యుడు, తన మహా తేజస్సును ఉపసంహరించాడు. స్వల్ప తేజస్సును మాత్రము ధరించాడు.

10. చకార చ తతః సృష్టిం జగతః పద్మసంభవః।
తథా తేషు మహాభాగః పూర్వ కల్పాంత రేషు వై॥

మహాత్ముడైన బ్రహ్మ పూర్వకల్పంలో సృష్టి ఎలా ఉండేదో అలాగే ఈ కల్పంలో కూడా జగత్తును సృషించాడు.

11. దేవసురాదీన్ మర్త్యాంశ్చ పశ్వాదీన్ వృక్షవీరుధః।
ససర్జ పూర్వవద్ బ్రహ్మా నరకాంశ్చ మహామునే॥

దేవతలను, రాక్షసులను, మానవులను, పశువులను, వృక్షాలను, లతలను, నరకాది లోకాలను, పూర్వంలాగే సృష్టించాడు.

// ఇతి శ్రీ మార్కండేయ మహా పురాణ ఆదిత్య స్తవః సంపూర్ణమ్ //

– – – = – – –

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్



(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి.–944 044 9650, 994 994 1430)